అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక - 274 మంగళవారం 27 జనవరి 2026 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




వర్ధన్నపేట బాస్ ఈజ్ బ్యాక్..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

# తెలంగాణ సమగ్ర అభివృద్ధే లక్ష్యం



- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్
- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



హైదరాబాద్**జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని మిగతా 2లో...





## కన్నుల పండువగా కర్తవ్యపథ్

- ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవాలు
- సైనిక వందనాన్ని స్వీకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- సైనిక పాటవాన్ని చాటిన పరేడ్
- ప్రత్యేక ఆకర్షణగా 'ఆపరేషన్ సిందూర్' ఆయుధ వ్యవస్థలు
- సాంప్రదాయ బగ్గీలో యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు
- ఆంటానియో కోస్టా, యురోపియన్ కమిషన్
- అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లు





న్యూఢిల్లీ : **జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
దేశ 77వ గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని సాయుధ బలగాల శక్తి సామర్థ్యాలను, సైనిక పాటవాన్ని చాటేలా ఉత్సాహభరితమైన వాతావరణంలో, కన్నుల పండువగా పరేడ్ (కవాతు)ను నిర్వహించారు.మిగతా 2లో...

## నేడు బ్యాంకుల సమ్మె... స్తంభించనున్న పలు సేవలు!

- వారానికి 5 రోజుల పని కోసం ప్రభుత్వ బ్యాంకుల సమ్మె
- మంగళవారం దేశవ్యాప్తంగా సేవలకు అంతరాయం
- వరుసగా మూడు రోజులు మూతపడనున్న బ్రాంచులు
- ప్రైవేట్ బ్యాంకుల కార్యకలాపాలు యథాతథం




న్యూఢిల్లీ **జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు మంగళవారం అంతరాయం కలగనుంది. వారానికి ఐదు రోజుల పనిదినాలు డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఖఫీదీఖ) సమ్మెకు పిలుపునిచ్చింది. ఆదివారం సెలవు, సోమవారం గణతంత్ర దినోత్సవం కావడంతో ఇప్పటికే రెండు రోజులు బ్యాంకులు మూతపడ్డాయి.మిగతా 2లో...

## రాజ్యాంగం వర్సెస్ రాక్షస పాలన

వ్యతిరేకంగా వ్యవహరించడంలో కాంగ్రెస్, బీజేపీ పోటీ

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేటీఆర్

రాజ్యాంగ ఉల్లంఘనలపై హెచ్‌సీయూ విద్యార్థుల లఘు నాటిక

హైదరాబాద్ **జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో ప్రస్తుతం రాజ్యాంగబద్ధమైన 'ప్రజా పాలన' సాగడం లేదనీ, కేవలం 'రాక్షస పాలన' సాగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాజ్యాంగ ఉల్లంఘనలపై ప్రదర్శించిన లఘు నాటిక అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం కేటీఆర్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అవలంబిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు



## స్టూడెంట్ రేవంత్!

పుస్తకాలు చేతబట్టి హార్వర్డ్ యూనివర్సిటీ క్లాసులకు..

- '21వ శతాబ్దంలో నాయకత్వం' అంశంపై కోర్సు
- 30వ తేదీ దాకా క్లాసులు.. తొలి రోజు హాజరైన సీఎం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 దాకా తరగతులు
- హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్న
- తొలి సీఎంగా రికార్డు.. 2న రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి



## భారత్‌తో మాది చారిత్రక బంధం

: రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్
ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్

భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి




## సంతోష్ రావుకు సిట్ నోటీసులు

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం...
- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశాలు
- బీఆర్ఎస్‌లో కీలక నాయకుడిగా ఉన్న సంతోష్ రావు
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావులను విచారించిన సిట్

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. రేపు (జనవరి 27) మధ్యాహ్నం మూడు గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.





## విజయవాడ లోక్‌భవన్‌లో ఎట్‌హోం

అతిథులను ఆహ్వానించిన గవర్నర్

చంద్రబాబు, పవన్ కళ్యాణం దంపతులతో హాజరు

**అమరావతి, జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు,మిగతా 2లో...

# మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీజేపీ ఖాళీ..

## ఎర్రబెల్లి సమక్షంలో గులాబీ గూటికి భారీ చేరికలు

**వర్ధన్నపేట/జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు గట్టి షాక్ తగిలింది. ఆయా పార్టీల తీరుపై అసంతృప్తితో ఉన్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో సుమారు 50 మందికి పైగా కార్యకర్తలు గులాబీ కండువా కప్పుకున్నారు.



**సొంత గూటికి తుమ్మల రవీందర్..**

ఈ చేరికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. రవీందర్ తో పాటు ప్రముఖ నాయకులు మంచు భారతి కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరితో పాటు కాంగ్రెస్ నుండి తుమ్మల సామేల్, కానుగుర్తి సాయి, మేకల శ్రీనివాస్, దుబ్బాక సాయి గౌడ్ సహా 25 మంది, బీజేపీ నుండి భూక్య సుమన్ ఆధ్వర్యంలో 20 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోధుమల మధు సూదన్, మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, కుమారస్వామి, అమిజ్, రాజమణి, ఎండీ రహీం మరియు వివిధ వార్డుల అధ్యక్షులు, ఇంచార్జీలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రజాబలం లేదు.. ఎర్రబెల్లి...**

ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ప్రజాబలం లేదని, ప్రజలంతా కేసీఆర్ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అభివృద్ధిని చూసే కార్యకర్తలు బిఆర్ఎస్‌లోకి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# ధర్మసాగర్ ఎస్సీ కాలనీలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







**ధర్మసాగర్ /జనవరి 26( జర్నలిస్ట్ వార్త);**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొట్టే సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు కొట్టే ఏసేపు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టే సహకార సంఘం సభ్యులు, స్థానిక పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారుద

# వర్ధన్నపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**వర్ధన్నపేట/జనవరి 26(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పతాకానికి వందనం సమర్పించిన ఎర్రబెల్లి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు
మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్దదని, దృఢ, అదృఢ లక్షణాలతో కూడిన సమాఖ్య స్ఫూర్తికి ఇది నిదర్శనమని అన్నారు.
మహనీయుల కృషి: ఎందరో మహనీయుల మేధోకృషి, త్యాగాల ఫలితంగానే నేడు భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతోందని, ఇది మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరుతూ నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ ఇన్చార్జిలు చింతల యాదగిరి, పోలపెల్లి రామ్మూర్తి, సిల్వర్ కుమారస్వామి, తుమ్మల యకయ్య, తోటకూర రాజమణి, ఎండి అజీమ్ పాల్గొన్నారు.

# ఇల్లంద మార్కెట్ యార్డులో పండుగలా గణతంత్ర వేడుకలు హమాలీలకు యూనిఫాం పంపిణీ

**వర్ధన్నపేట /జనవరి 26 (జర్నలిస్ట్ వార్త);**
వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం ఇల్లందలో 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, మార్కెట్ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న హమాలీలకు చైర్మన్ , పాలక వర్గ సభ్యులు ఏక రూప దుస్తులను (యూనిఫాం) అందజేశారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డితో పాటు డైరెక్టర్లు కర్ర మాలతి రెడ్డి, ఎద్దు శ్రీనివాస్, బచు గంగాధర్ రావు, బండి సంపత్ గౌడ్, ఎం.డి. ఖాజమియా, ఎం.డి. మహమ్మద్, మల్యాల దేవేందర్, కిషన్ నాయక్, అల్లా కొమురయ్య పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## పతాకావిష్కరణ చేసిన తాసిల్దార్ విజయ సాగర్



**వర్ధన్నపేట/జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):**దేశవ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం వర్ధన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకం సగర్వంగా రెపరెపలాడింది. తాసిల్దార్ విజయ సాగర్ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరించారు. జెండాను ఆవిష్కరించిన అనంతరం తాసిల్దార్ విజయ సాగర్ జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరిస్తూ, అందరిలో దేశభక్తిని నింపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు తాసిల్దార్ పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చార. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ విరాజిల్లుతోందని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు ప్రతి ఒక్కరికీ దిక్సూచి వంటివని అన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొంటూ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, నాయబ్ తాసిల్దార్లు, ఆర్.ఐల, జిపిఓలు సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్ సుధీర్ కుమాం

**వర్ధన్నపేట/జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కార్యాలయ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కమిషనర్ పతాక వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మనకంటూ ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలను, విస్మరించకుండా ప్రతి పౌరుడు





దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పనలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, స్వచ్ఛ వర్ధన్నపేటగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ కుమార్ కోరారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి, పట్టణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ పతాకాలను ఎగరవేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు..



**తల్లాడ/జనవరి 26(జర్నలిస్ట్ వార్త);**మండల కేంద్రంలో77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తల్లాడ మండల సర్పంచులు, అధికారులు జాతీయ జెండాలను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్ రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటకృష్ణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో తాజుద్దీన్, తల్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి మువెన్నెల జండాలను ఎగరవేశారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మహనీయుల సేవలను గుర్తు చేసుకున్నారు.



# వర్ధన్నపేట బాస్ ఈజ్ బ్యాక్..

## ఆరూరి రాకతో మారనున్న రాజకీయ ముఖచిత్రం!

**వర్ధన్నపేట/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట రాజకీయ కోటలో మళ్ళీ పాత హవా మొదలుకాబోతోంది. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూపంలో ఒక రాజకీయ సునామీ రాబోతోందని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. దాదాపు రెండేళ్ల పాటు రాజకీయాలకు కొంత దూరంగా, 'సైలెంట్' మోడ్‌లో ఉన్న ఆరూరి, ఇప్పుడు ఒక్కసారిగా బీజేపీకి గుడ్ బై చెప్పి మళ్ళీ కారు ఎక్కేందుకు సిద్ధమవ్వడం నియోజకవర్గంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆరూరి రమేష్ అంటేనే ఒక బ్రాండ్ అని, పదేళ్ల పాటు వర్ధన్నపేటను తన అడ్డాగా మార్చుకున్న ఆయన మనసంతా పాత గూటిపైనే ఉందనేది తాజా రాజీనామాతో తేలిపోయింది. బాస్ ఈజ్ బ్యాక్ అంటూ ఆయన అనుచరులు చేస్తున్న సోషల్ మీడియా హడావిడి చూస్తుంటే, ఈసారి అడుగులు పక్కా వ్యూహంతో పడుతున్నాయని అర్థమవుతోంది. బీజేపీలో సరైన ప్రాధాన్యత దక్కకపోవడం ఒక కారణమైతే, తన సొంత నియోజకవర్గంలో కేడర్‌ను కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో 25 వేల ఓట్ల ఓటమికి గల కారణాలను ఆరూరి క్షుణ్ణంగా విశ్లేషించుకుని, వెన్నంటే ఉండి వెన్ను పోటు పొడిచే వారిని గమనిస్తూ, దళిత ఓటర్ల అసంతృప్తిని, కాంట్రాక్టర్ల, రియల్




ఎస్టేట్ దారులకే, ప్రాధాన్యత ఇచ్చారన్న అపవాదును ఈసారి చెరిపేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నారట. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన వర్ధన్నపేటలో దళితులతో మళ్ళీ మమేకం అయ్యేందుకు, కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనకున్న పట్టును ప్రదర్శించాలని ఆయన భావిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మార్చుకుంటూ, తన వెంటే పాత నాయకులంతా మళ్ళీ కారు ఎక్కేలా పావులు కదుపుతున్నారు. రాజకీయాల్లో చాణక్యుడిగా పేరున్న ఆరూరి, ఇప్పుడు బీఆర్ఎస్ లోకి పూర్తిస్థాయిలో రంగంలోకి దిగనుండటంతో

నియోజకవర్గ ముఖచిత్రం మారడం ఖాయంగా కనిపిస్తోంది. తన రాకతో నియోజకవర్గం తో పాటు రాష్ట్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కి పట్టు పెరిగే అవకాశాలు ఉన్నాయని గట్టిగా తెలుస్తుంది.

ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించేలా తన ఎత్తుగడలను సిద్ధం చేసుకున్న ఆయన రాకతో అటు గులాబీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం రాగా, ఇటు ప్రత్యర్థుల్లో అప్పుడే వణుకు మొదలైందనే చర్చ నడుస్తోంది. తన పాత తప్పులను దిద్దుకుని, మళ్ళీ వర్ధన్నపేట గడ్డపై తన జెండాను ఎగరేయడమే లక్ష్యంగా బాస్
తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టబోతున్నారు.

# ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**ధర్మసాగర్ / జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతిఏలియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం దేశభక్తిని మరింత బలోపేతం చేసే పర్వదినమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా ధర్మసాగర్ గ్రామ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# గణతంత్ర వేడుకల్లో మెరిసిన దేశభక్తి

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పతాకావిష్కరణ

### రాజ్యాంగ స్ఫూర్తితోనే అభివృద్ధి

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట/జనవరి 26(జర్నలిస్ట్ వార్త):** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వర్ధన్నపేట మున్సిపల్ పట్టణ కేంద్రంలో అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ఎమ్మెల్యే స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వల్లే దేశం పురోగమిస్తోందని అన్నారు. సామాజిక బాధ్యత: ప్రతి కార్యకర్త, నాయకుడు సామాజిక బాధ్యతతో పనిచేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని కోరారు. విద్యార్థులు, యువత దేశభక్తిని



పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. రాజ్యాంగబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శేఖర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్తన్న, కోశాల వెంకన్న, జిల్లా నాయకులు సాయికుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్కుర్తి గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

## : సర్పంచ్ ఎన్. సుధాకర్

**ధర్మసాగర్/ జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఎల్కుర్తి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు గ్రామానికి సేవలు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఎన్. సుధాకర్ అన్నారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక ఏడు రోజుల శిబిరం సోమవారం ఎల్కుర్తి గ్రామంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకురాలు కే.ఎం. సరిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాన్ని ఎంపిక చేసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో సామాజిక చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. శిబిరంలో




భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామంలోని అక్షరాస్యత, నిరక్షరాస్యుల శాతాన్ని గుర్తించాలని, గ్రామాభివృద్ధికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రాజ్ కుమార్, యూపీఎస్



హెచ్ఎం మాధవి, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎస్. ధర్మేంద్ర, కళాశాల అధ్యాపకులు ఎం. రేవతి, జి. విజయ చందర్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఎగరవేసిన ఎస్సై సాయిబాబు





**వర్ధన్నపేట/జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే అత్యంత గొప్పదని, ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం కల్పించడమే దాని ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహన చేసుకోవాలని సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది, అధికారులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆసుపత్రిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

## జెండా ఎగురవేసిన సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి



**వర్ధన్నపేట/జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో సూపర్డెంట్ డాక్టర్ నరసింహస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.




అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను, కల్పించిందని తెలిపారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని వైద్యులు, సిబ్బందిని కోరారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఆసుపత్రి ఉద్యోగులు పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# పండగ వాతావరణం నెలకొన్న గ్రామపంచాయతీ కార్యాలయం

## - రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి, సర్పంచ్ వెంకటేశ్వరావు



**తల్లాడ/జనవరి 26(జర్నలిస్ట్ వార్త;** మండల పరిధిలోని కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన గణతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ దీవెల వెంకటేశ్వరావు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, వారి మేధా కృషితోనే, మన రాజ్యాంగ రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వేడుకలలో ఉప సర్పంచ్ రామకృష్ణ చారి, వార్డ్ మెంబర్లు , అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మల్టీపర్పస్ పాల్గొన్నారు.

# రంగయ్యపల్లికి బతుకమ్మ స్థలం విరాళం

## దాత తిరుపతి రెడ్డిని సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండల రజిని మహేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు 40 లక్షల రూపాయల విలువైన 33 గుంటల భూమిని గ్రామానికి విరాళంగా అందించిన లక్కిరెడ్డి తిరుపతి రెడ్డిని మంత్రి పొన్నం సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రంగయ్యపల్లి గ్రామానికి బతుకమ్మ ఆడుకునేందుకు స్వంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన తిరుపతి రెడ్డి సేవా భావం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి ఉపయోగపడేలా భూమిని కేటాయించడం గొప్ప విషయమని అన్నారు. బతుకమ్మ పండుగకు అనువుగా ఈ స్థలాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని మంత్రి



హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 172 గ్రామాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచుల నుంచి గ్రామాభివృద్ధి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామని, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. ప్రతి గ్రామంలో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.
అదేవిధంగా, నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మెడికల్ కాలేజీల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణకు 50 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు సహకరించి భూమి ఇస్తే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అవకాశాలకు నియోజకవర్గంలో అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మారెడ్డి, వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ప్రజా ప్రతినిధులు గజ్జెల సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, నాయకులు ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, జిమ్మల భీంరెడ్డి తదితరులు

# కొత్తపేట గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**బయ్యారం/ జనవరి 26 (జర్నలిస్ట్ వార్త);** బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ జెండా ఆవిష్కరించారు. గ్రామ పెద్దలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించే సంకల్పంతో ముందుకు సాగుతామని ప్రవీణ్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రం, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు, పెండ్యాల శివయ్య, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ వార్త
TELTEL/2023/87607
మంగళవారం 27 జనవరి 2026

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో రూ.294 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా ప్రారంభం





**వర్ధన్నపేట /జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంగా సుమారు రూ.294 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు గౌరవ సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్స్ స్టేడియం, సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

కార్యక్రమానికి ముందుగా మంత్రి పొంగులేటి కి బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

అనంతరం ఐనవోలు మండల పరిధిలోని లింగమేరిగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ దామెర యాకన్న, వార్డు సభ్యులు పెసరు రాజమ్మ, నీరటి ఎల్లయ్యతో పాటు వర్ధన్నపేట పట్టణ 7వ, 8వ వార్డులకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి, పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులకు నివేశ స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతి పత్రాన్ని మంత్రి పొంగులేటి కి అందజేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

పేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను 40 శాతం పెంచడం, విద్యార్థినులకు కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.

ఇల్లు లేని పేదల కోసం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.20 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు వెచ్చించి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా లబ్ధి చేకూరిందన్నారు. ఏప్రిల్‌లో రెండో విడతలో కూడా పార్టీలకతీతంగా ఇళ్ల మంజూరు కొనసాగుతుందని తెలిపారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతు బంధును రూ.12 వేలకు పెంచడం, 26 లక్షల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు.

వర్ధన్నపేట మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే నాగరాజు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రక్రియలో 100 శాతం విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకే దక్కుతుందన్నారు.

వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. గతంలో తాను పనిచేసిన ఏరియా ఆసుపత్రికి సొంత భవనం నిర్మాణం జరగడం ఆనందంగా ఉందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ.1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేస్తూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గత పాలకులు వర్ధన్నపేట నియోజకవర్గంపై సవతి ప్రేమ చూపారని, ప్రస్తుతం అభివృద్ధి జరగలేదని విమర్శిస్తున్న కొందరు దృతరాష్ట్రుల్లా మాట్లాడుతున్నారని విమర్శించారు.

యంగ్ ఇండియా స్కూల్, మున్సిపల్ కోర్టు, స్పోర్ట్స్ స్టేడియం వంటి కీలక పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేశారని తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలోని 11 తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని ప్రకటించారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ప్రజాస్వామ్యానికి ప్రతీకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పలు చోట్ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాము లు



**కొత్తగూడెం/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** గణతంత్ర దినోత్సవం భారతదేశ ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థగా, ప్రజలే పాలకులుగా మారిన దేశంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకల్లో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, డీసీసీ అబ్జర్వర్ యూసుఫ్ భాయ్ లతో కలిసి పాల్గొన్న ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం అమలైన రోజుతోపాటు ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, ఐక్యత, యువత ప్రేరణ, జాతీయ గర్వం వంటి ఎన్నో అంశాలను గణతంత్ర దినోత్సవం ప్రతిబింబిస్తుందని చెప్పారు. మన గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉంటాయనే విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకొని వారు చూపిన మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, కొత్వాల.శ్రీనివాసరావు, టీపీసీసీ సభ్యులు జెబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఓబీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## స్థానిక మిరాకిల్ మైండ్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**సత్తుపల్లి/జనవరి26(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు వివిధ రకాల జాతీయ నాయకుల వేషధారణ, సంస్కృత కార్యక్రమాలు, జాతీయ పతాక ఆవిష్కరణ చేసి 77వ గణతంత్ర దినోత్సవంను మిరాకిల్ మైండ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ హాస్పిటల్ ఉన్న 60 మంది పేషెంట్స్ కి బ్రెడ్ ,ఫ్రూట్స్ అందించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం. రత్నాకర్ మాట్లాడుతూ కాన్స్టిట్యూషన్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ రాజ్యాంగం మనకు హక్కులను కల్పిస్తూ మన దేశాభివృద్ధి కొరకు మనం నిర్వహించవలసిన విధులను కూడా తెలియజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి

**రాయపర్తి/జనవరి 26(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామ పరిధిలోని చక్రు తండాకు చెందిన గుగులోత్ జాదు (70) అనే వృద్ధుడు సోమవారం గడ్డి మందు తాగి మృతి చెందాడు.కుటుంబ సభ్యులు,పోలీసులు తెలిపిన వివరాల గుగులోత్ జాదు పెన్షన్ డబ్బుల విషయంలో తన భార్యతో గొడవ పడి మనస్థాపానికిగురై తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గడ్డి మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మృతుడి కుమారుడు దేవిలాల్ ఫిర్యాదు మేరకు ఎస్ ఐ రాజేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గట్లనర్సింగాపూర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు, విధులను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ హెల్పర్ పుల్ల స్వరూపకు ప్రసంశ పత్రం



**భీమదేవరపల్లి/జనవరి26 (జర్నలిస్ట్ వార్త ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంగన్వాడి ఆరవ సెంటర్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్న పుల్ల స్వరూప ఉత్తమ అంగన్వాడి హెల్పర్‌గా ఎంపికయ్యారు.

సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వరూప అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం పట్ల గ్రామస్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిగా పెద్దినేని వెంకటేశ్వరరావు.



**బయ్యారం/ జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పెద్దినేని వెంకటేశ్వరరావు నియమించినట్లు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వెంకన్న చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గుండ్ల మధుకర్ రెడ్డి ఇంటి ఆవరణలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బయ్యారం టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, బిసి సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సంపేట/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):**
నర్సంపేట కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఎన్‌సిసి విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో వేడుకలు ప్రారంభమయ్యాయి.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తమ స్ఫూర్తిదాయక ఉపన్యాసంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ఐక్యత, సమానత్వం, న్యాయానికి ప్రతీక అని, యువతే దేశ భవిష్యత్తు కాబట్టి రాజ్యాంగ విలువలను తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని స్పష్టం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలను అలవర్చుకొని చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు.
దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, చదువు ద్వారా మేధస్సును పెంపొందించడమే కాకుండా దేశసేవకు అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఓటు హక్కు పవిత్రమైన బాధ్యత అని, ప్రతి విద్యార్థి ప్రజాస్వామ్య వ్యవస్థలో చైతన్యవంతమైన పౌరుడిగా నిలవాలని స్పష్టంగా తెలిపారు. అనంతరం కళాశాలలో గత 15 రోజులుగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక, క్రీడా, అవగాహన




పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానం చేసి అభినందించారు.
అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన రంగవల్లిల పోటీలు, జనవరి 25 జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు స్లోగాన్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రసంగాలు, నినాదాలు, కార్యక్రమాల ద్వారా గాఢమైన దేశభక్తిని చాటుతూ జాతీయ స్ఫూర్తిని మరింత పెంపొందించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశంపై బాధ్యతాభావాన్ని పెంచి, ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థాయిలో చేరడానికి



ఉపయోగపడతాయి వందేమాతర పూర్తి గీతంతో సమావేశాన్ని ముగించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతంగా ముగించారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాయపర్తి/జనవరి 26(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఐత కుమార్ అనారోగ్యంతో హన్మకొండ లోని విశ్వాస్ హాస్పిటల్ చికిత్స తీసుకుంటుండగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, ఐత రాంచందర్,చందు రాము, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, భాషబోయిన ఎల్లయ్య,ఐత కుమార్ ఐత రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సత్తుపల్లి/జనవరి26(జర్నలిస్ట్ వార్త):**
ఘనంగా త్రివేణి పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ ముఖ్య అతిథిగా హాజరై, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అద్భుతమైన సందేశం అందించారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సరిత విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. క్యాంపస్ ఇన్‌చార్జ్ వంశీ , అకాడమిక్ ఇన్‌చార్జ్ పవన్ , కిడ్స్ ఇన్‌చార్జ్ శ్రీపద్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఆర్వో మురళీకృష్ణ, డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు పంపించారు. ఈ వేడుకలు దేశభక్తి భావంతో, ఉత్సాహంగా సాగి విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని మరింత పెంపొందించాయి.

## సత్తుపల్లి బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో
# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**సత్తుపల్లి /జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి బీజేపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణోతు విజయ్, శాలి శివకృష్ణల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం సంపూర్ణ సార్వభౌమాధికార దేశంగా అవతరించిందని, ఏ దేశానికి తలవంచకుండా స్వయంగా తనను తాను పరిపాలించుకునే స్థాయికి ఎదిగిందని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఊరు, వాడల అన్నిచోట్ల ప్రజలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. విదేశీయుల పాలనలో సుమారు 1200 సంవత్సరాల పాటు భారతదేశం లూటీకి గురై, దేశ సంపద విదేశాలకు తరలిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత దేశం అభివృద్ధి పథంలోకి అడుగుపెట్టిందని, నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదుగుతోందన్నారు. ముఖ్యంగా ఆర్థిక రంగం, సాంకేతిక రంగం, అంతరిక్ష పరిశోధనల్లో భారతదేశం అత్యద్భుతమైన పురోగతి సాధిస్తోందని అన్నారు. అదే సమయంలో పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, జిల్లా కార్యదర్శి పాల నాగ సురేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జొన్నలగడ్డ నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆచంట నాగస్వామి, సత్తుపల్లి పట్టణ ప్రభారి పడగల మధుసూదన్ రావు, మాజీ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎస్.కే. రహమతుల్లా, సత్తుపల్లి మండలాధ్యక్షులు సాలి శివకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా శివ, పట్టణ కార్యదర్శి కార్తీక్ యాదవ్, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, చీకటి వసంతరావు, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మెరుగు శేషగిరిరావు, డాక్టర్ పెద్దిరాజు, సందీప్, మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి దుర్గారాణి, ఎంఆర్‌పీఎస్ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన --మువ్వన్నెల జెండా.

### పండగ వాతావరణం నెలకొన్న గ్రామపంచాయతీ కార్యాలయం.

### రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి, సర్పంచ్ కోడూరు వీరకృష్ణ ఉమాదేవి.




**తల్లాడ/జనవరి 26(జర్నలిస్ట్ వార్త);** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, గ్రామ సెక్రెటరీ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన గణతంత్ర వేడుకలలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కోడూరు వీరకృష్ణ ఉమాదేవి పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, వారి మేధా కృషితోనే, మన రాజ్యాంగ రూపుదిద్దుకుందని కొనియాడారు. ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వేడుకలలో ఉప సర్పంచ్ నాగలక్ష్మి, వార్డ్ మెంబర్లు కృష్ణవేణి, దుర్గారావు, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, వెంకటి, గ్రామ సెక్రెటరీ కవిత, హెచ్ఎం వేణమ్మ, గ్రామ పెద్దలు కాపా అప్పయ్య, వెంకటేశ్వరరావు, రామారావు, దుండేటి పెద్దబాబు, శ్రీనివాసరావు,ఇలా సాగరపు శ్రీను, కోడూరు రామయ్య, నారపోగు నాగేశ్వరరావు, బొగ్గుల పాల పుల్లారెడ్డి, గుండ్ల బాలకృష్ణ, బొడ్డు కృష్ణ,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్, సీనియర్ నాయకులు వీరయ్య, తల్లాడ మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు, సత్యం, పెద్ద మాదిగ వెంకటేశ్వర్లు, సింహాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు,వెంకట్, లక్ష్మణ్, నరసింహారావు, కృష్ణ, రాజశేఖర్, దేవదానం, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**రాయపర్తి/జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):**
77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి కిషన్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాజేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే



కృష్ణమూర్తి,గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే సహేంద్రభిక్షపతి జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,రాయపర్తి టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్,ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ ౹ూజు చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి,బందెల బాలరాజు,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లిచందు రామ్,చందు మల్లేష్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, పనికర మల్లయ్య, ఎండీ అక్బర్, గుడ్ల గురునాథం, చందు సతీష్, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు లక్ష్మను, ఎండీ యకూబ్, గుండె రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో ఘనంగా
# గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**బయ్యారం/ జనవరి 26. (జర్నలిస్ట్ వార్త):**
బయ్యారం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ దీపిక, పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ రవీందర్,ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సువర్చల,ప్రాథమిక



ఆరోగ్య కేంద్రంలో డా. విజయ్ కుమార్,విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సుమన్,గ్రామపంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# గొప్ప దేశంగా మార్చే బాధ్యత మనందరిది

### హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరగాలి - సత్తుపల్లి ఎంవీఐ రాజశేఖర్

**సత్తుపల్లి /జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):**
భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప దేశంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు.
సోమవారం సత్తుపల్లిలోని విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను చాటే దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఉపన్యాసాలు, వేషధారణ పోటీలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాజశేఖర్ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల చేసిన త్యాగాలు, దేశ స్వాతంత్ర్యానికి వారు చెల్లించిన మూల్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని,



ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

**నేటి మన విలువలే రేపటి భవిష్యత్**

ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేడు మనం అలవర్చుకునే విలువలే రేపటి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. రాజ్యాంగం మనకు హక్కులు మాత్రమే కాకుండా బాధ్యతలను కూడా అప్పగించిందని




గుర్తు చేశారు. మంచి పౌరులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, బాధ్యతాభావం, దేశం పట్ల గౌరవం తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని గణతంత్ర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

జర్నలిస్ట్ వార్త
మంగళవారం 27 జనవరి 2026

# టిడిపి కార్యాలయంలో ఘనంగా భారత 77 వ గణతంత్ర వేడుకలు



**ఖమ్మం బ్యూరో /జనవరి26(జర్నలిస్ట్ వార్త):**తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు, అనంతరం వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ... భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారనీ. రాజ్యాంగంన్నీ దేశ పరిపాలనకు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని అన్నారు, భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానుభావులకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వాలు ప్రజలు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ భక్తి తో మెలగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, మీగడ రామారావు, రాజేశ్వరి, మేకల సత్యవతి, పసలం వెంకటేశ్వర్లు, చంద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గడిపుడి వెంకటేశ్వర్లు, ప్యారిస్ వెంకన్న, మందపల్లి కోటేశ్వరరావు, గుడెపిన్ని నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు, నల్లమల రంజిత్, కాసాని బ్రహ్మం, మహిళా నాయకురాళ్లు తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, పావని, ఘర్ రవీందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**భీమదేవరపల్లి/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినోత్సవం అయిన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, భీమదేవరపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే సందేశాన్ని ఇచ్చారు. బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులతో పాటు విధులను కూడా గుర్తుంచుకొని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని" అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఘనవేడుకలో బీజేపీ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్, చిదురాల రమేష్, వంగా సదానందం, గండు సారయ్య, జిల్లా నాయకులు పోడేటి బిక్షపతి, మండల నాయకులు మేకల రాజు, కంకల సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్, ముద్దసాని వీరన్న, ములుగు సంపత్, దొంగల రాణా ప్రతాప్, ఎన్న శ్రీకాంత్, జ్ఞానేశ్వర్, చొప్పరి నవీన్, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# సింగారం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు.





**బయ్యారం/ జనవరి 26. (జర్నలిస్ట్ వార్త);**సింగారం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సింగారం సర్పంచ్ సపావట్ రాందాస్ సరస్వతి నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడానికి సహకారం అందించారు.గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి పాఠశాలకు హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ బహుమతులు అందించుటకు సర్పంచ్ దంపతులు పాఠశాలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ దంపతులకు పాఠశాల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు: జాతీయ జెండాను ఆవిష్కరించిన తొలి మహిళా సర్పంచ్ కంది శ్వేత



**చెన్నారావుపేట,/జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):**చెన్నారావుపేట మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి భావం ఉట్టిపడేలా అత్యంత ఘనంగా జరిగాయి. చెన్నారావుపేట గ్రామ తొలి మహిళా సర్పంచ్ కంది శ్వేతా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మువ్వన్నెల జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన రాజ్యాంగం మనకు ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, లౌకికవాదం, సోదరభావం అనే మహత్తర విలువలే భారతదేశ గొప్పతనానికి ప్రతీకలని కొనియాడారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిలిచిన మన దేశం, నేడు ఐకమత్యంతో బలంగా ముందుకు సాగుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆమె పేర్కొన్నారు.ప్రతి పౌరుడి అడుగు దేశాభివృద్ధికి తోడ్పడాలని, దేశభక్తిని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని కోరుతూ గ్రామ ప్రజలందరికీ ఆమె హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో గ్రామ ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్ గారు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన నాయకులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణతంత్ర వేడుకల్లో విద్యార్థుల దేశభక్తి నృత్యం

## హనుమకొండ పోలీస్ పెరడ్ గ్రౌండ్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణ






**ధర్మసాగర్ /హనుమకొండ బ్యూరో, జనవరి 26 (జర్నలిస్ట్ వార్త):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా పోలీస్ పెరడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా నారాయణగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి దాదాపు 100 మంది విద్యార్థులు దేశభక్తి గీతానికి సమన్వయంతో నృత్య ప్రదర్శన ఇచ్చారు.పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఇచ్చిన సమూహ నృత్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థుల క్రమశిక్షణ, కళాత్మకత, దేశభక్తి భావప్రకటన వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించిన జిల్లా కలెక్టర్ నారాయణగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# నల్లబెల్లిలో గణతంత్ర వేడుకలు

# చిన్నారి విశాల్‌కు మూడు బహుమతులు.





**వర్ధన్నపేట /జనవరి 26(జర్నలిస్ట్ వార్త);** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం గణతంత్ర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. క్రీడా పోటీల్లో మొదటి తరగతి చదువుతున్న బిర్రు విశాల్ మూడు విభాగాల్లో విజయం సాధించి మూడు బహుమతులు అందుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్న వయసులోనే విశాల్ చూపిన ప్రతిభను ఉపాధ్యాయులు ప్రశంసించగా, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే రాజు మాట్లాడిన ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, క్రీడలతో పాటు చదువుల్లో కూడా ముందుండాలని విద్యార్థులకు సూచించారు. గణతంత్ర దినోత్సవం దేశభక్తి, క్రమశిక్షణ, సమానత్వం వంటి విలువలను విద్యార్థుల్లో నాటే గొప్ప సందర్భంగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి సదానందం, పరిపూర్ణ చారి, రెహ్మత్ ఉన్నిసా, పేరెంట్స్ కమిటీ చైర్మెన్ పుష్పనీల, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించింది

## ముత్తారం గ్రామ సర్పంచ్ భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**భీమదేవరపల్లి/జనవరి26 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, అంబేద్కర్ సంఘం, పొదుపు సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, మాట్ల హరికుమార్ ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ, ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని భారతీయులంతా గర్వంగా జరుపుకుంటామని తెలిపారు. అనేక మంది మహనీయుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తు చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని, ఆ రోజు నుంచే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పాలించే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభమైందన్నారు. దీంతో భారతదేశం ఒక స్వతంత్ర, గణతంత్ర దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, భాష, ప్రాంత భేదం లేకుండా అందరికీ సమాన గౌరవం ఇచ్చిందని తెలిపారు. ఇదే మన దేశానికి గొప్ప బలమని అన్నారు.
స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యువకులతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు రూ.5వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాట్ల హరి కుమార్, వార్డు సభ్యులు మ్యాక నరేష్, కొర్ర తిరుపతి, రేణికుంట్ల సందీప్, కడారి ప్రభాస్, పార్నందుల నవిత, దండెపల్లి శిరీష, దొంద మౌనిక, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట రాజకీయాల్లో ఆరూరి సెకండ్ ఇన్నింగ్స్..

## గులాబీ గూటికి రికార్డుల వీరుడు!




**వర్ధన్నపేట/జనవరి26(జర్నలిస్ట్ వార్త):** రాజకీయాల్లో అధికారం ఉన్నా లేకపోయినా, జనం గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడికి కాలమే మళ్ళీ ఎర్ర తివాచీ పరుస్తుందని వర్ధన్నపేట రాజకీయ పరిణామాలు నిరూపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రూపంలో నియోజకవర్గంలో మళ్ళీ పాత హవా మొదలుకాబోతోంది. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని జాఫర్ గడ్ మండలం లోని ఉప్పుగల్లు గ్రామం మట్టిలో పుట్టి, అరూరి రేమేష్
సామాన్య కాంట్రాక్టర్ స్థాయి నుండి రాజకీయ శిఖరాలను అధిరోహించిన ఆరూరి ప్రస్థానం ఒక అద్భుత కావ్యం. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, తొలి అడుగులోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ ఓటమి ఆయనను కుంగదీయలేదు, పైగా ప్రజల్లోనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునేలా చేసింది. 2013లో టిఆర్ఎస్ పార్టీవర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఆయన వేసిన ప్రతి అడుగు ఒక మైలురాయిగా మారింది.2014 తెలంగాణ తొలి అసెంబ్లీ ఎన్నికల్లో 84 వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించి, రాష్ట్రంలోనే మాజీ మంత్రి హరీష్ రావు తర్వాత రెండో అత్యధిక మెజార్టీ సాధించిన నేతగా నిలిచి రికార్డు సృష్టించారు. ఆ విజయ పరంపర 2018లో మరింత ఉవ్వెత్తున ఎగిసిపడి, ఏకంగా లక్ష ఓట్ల భారీ మెజార్టీతో మళ్ళీ రాష్ట్రస్థాయిలో రెండో స్థానాన్ని కైవసం చేసుకుని తన తిరుగులేని ప్రజాదరణను చాటుకున్నారు. అయితే, గత ఎన్నికల్లో ఆరూరి రమేష్ ఓటమి పాలవ్వడం వెనుక పార్టీ నాయకులు, లీడర్స్
అనేక అంతర్గత కలహాలే ప్రధాన కారణమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీలో తనతోనే ఉంటూ వెన్నుపోటు పొడిచిన కొందరు నాయకుల వల్ల, క్షేత్రస్థాయి కార్యకర్తల అసహనం వల్ల గెలుపు ముంగిట బోల్తా పడాల్సి వచ్చింది. కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారనే అపవాదు, దళిత నియోజకవర్గమైన వర్ధన్నపేటలో దళితులను ఆర్థికంగా, సామాజికంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదనే విమర్శలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ప్రభుత్వం అందించిన పథకాలు అర్హులైన వారికి అందలేదనే అసంతృప్తి ఓటర్లను కొంతవరకు దూరం చేసింది. ఓటమిపాలైన ఆరూరి రమేష్ వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగిస్తున్న క్రమంలో ఆయన బిజెపి పార్టీలో చేరివరంగల్ ఏం పి గా పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. అప్పటి నుండి ఆక్టివ్ పాలిటిక్స్ రాకుండా ఉండడం సుమారుగా రెండు సంవత్సరాలు కావచ్చింది. సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుధవారం టిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన చేసిన ప్రకటనల ద్వారా టిఆర్ఎస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనను చూసిన ప్రజలు ఇప్పుడు మళ్ళీ ఆరూరి రమేష్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారు. అభివృద్ధి పనుల్లో ఉన్న వేగం తగ్గడం, నియోజకవర్గానికి సరైన దిశానిర్దేశం చేసే నాయకుడు లేకపోవడంతో సామాన్య ప్రజలు ఆరూరి హయాంను గుర్తు చేసుకుంటున్నారు. రాజకీయ వర్గాల్లోనూ బాస్ ఈజ్ బ్యాక్ అనే నినాదం మార్మోగుతోంది. ప్రస్తుతం బీజేపీకి రాజీనామా చేసి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ వైపు అడుగులు వేస్తున్న ఆరూరి, తన పాత తప్పులను సరిదిద్దుకుని, కార్యకర్తలకు సమన్యాయం చేస్తామనే ధీమాతో ముందుకు సాగుతున్నారు. తన చాణక్యంతో ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, మళ్ళీ వర్ధన్నపేట గడ్డపై గులాబీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ఆయన తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెడుతున్నారు. ఈ పునరాగమనం నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రాన్ని ఏ విధంగా మారుస్తుందో అని యావత్ రాష్ట్ర రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.